LVPEI
So that all may see
L V Prasad Eye Institute

# ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలో

# పూర్ణిమ & రామం ఆత్మకూరి టెక్నాలజీ కేంద్రాన్ని ప్రారంభించిన కేటీఆర్

***అందరికీ నేత్ర సంరక్షణ అందించడానికి సాంకేతికత మరియు ఉత్పాదన ఆవిష్కరణను ఉపయోగించడం***

**సెప్టెంబర్ 22, 2021, బుధవారం, హైదరాబాద్**: తెలంగాణా ప్రభుత్వ పురపాలక పరిపాలన & నగర అభివృద్ధి, పరిశ్రమలు & వాణిజ్యం, మరియు సమాచార సాంకేతిక శాఖ మంత్రి, గౌరవనీయులు **శ్రీ కే టీ రామారావు** సెప్టెంబర్ 22వ తేదీ కిస్మత్ పూర్ లోని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) గుళ్ళపల్లి ప్రతిభా రావు ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ అడ్వాన్స్మెంట్ ఆఫ్ రూరల్ ఐ కేర్ (జిపిఆర్ ఐకేర్)లో **పూర్ణిమ & రామం ఆత్మకూరి టెక్నాలజీ కేంద్రాన్ని** ప్రారంభించారు.

1987లో స్థాపించినప్పటినుంచీ ఎల్విపిఇఐ డీఎన్ఎలో ఆవిష్కరణ ఒక భాగంగా ఉన్నది. సమాజానికి నేత్ర సంరక్షణ అందించే ఖర్చును తగ్గించడానికి మరియు అత్యుత్తమ నాణ్యతగల నేత్ర సంరక్షణ అందుబాటులోకి తీసుకురావడానికి, తద్వారా భౌగోళిక మరియు ఆర్థిక సవాళ్ళను ఎదుర్కొనడానికి సాంకేతికత మరియు నేత్ర సంరక్షణలను సమీకరించడానికి సంస్థ 2013లో మొదలుపెట్టి 'సాంకేతికత మరియు ఉత్పాదన ఆవిష్కరణ' పై దృష్టి సారించడం ప్రారంభించింది. ఎల్విపిఇఐలో జరుగుతున్న సాంకేతిక మరియు ఆవిష్కరణ కృషి అంతా ఇప్పుడు పూర్ణిమ & రామం ఆత్మకూరి టెక్నాలజీ కేంద్రం పరిధిలోనికి వస్తుంది. ఈ కేంద్ర పరిధిలో ఉత్పాదన అభివృద్ధి, రీ-ఇంజనీర్డ్ వైద్య నేత్ర సంరక్షణా ఉత్పాదనలు, స్క్లెరాల్ లెన్స్ (ప్రత్యేక కాంటాక్ట్ లెన్సులు) తయారీ, ఎలక్ట్రానిక్ మెడికల్ రికార్డ్ (ఈఎంఆర్) వ్యవస్థలు మరియు డేటా సైన్స్ మరియు హెల్త్ కేర్ ఇన్క్యుబేటర్ ఉంటాయి.

సంస్థలో సాంకేతిక అభివృద్ధి కార్యక్రమాల దిశలో శ్రీ ఆత్మకూరి రామం గణనీయమైన సహకారానికి గుర్తింపుగా కేంద్రానికి ఆయన మరియు ఆయన సతీమణి శ్రీమతి పూర్ణిమ ఆత్మకూరి పేరు పెట్టబడింది. అత్యాధునిక సౌకర్యం ఉన్న ఈ కేంద్రంలో బహుళ-విభాగ ఇంజనియర్ల బృందం, ఆఫ్థల్మాలజిస్టులు, ఆప్టోమెట్రిస్టులు, టెక్నాలజిస్టులు మరియు సామాజిక ఆరోగ్య నిపుణులు ఉన్నారు.

"దిగుమతి చేసుకున్న శస్త్రచికిత్స పరికరాలు, విడిభాగాలు మరియు మిషన్లపై ఎల్విపిఇఐ ఆదారపడటాన్ని తగ్గించడం,ఈ అవసరాన్ని పూర్తిచేయడానికి స్థానికంగా రూపొందించిన వినూత్న పరిష్కారాలతో ముందుకురావడం, అలాగే అధిక జనాభాల కంటి ఆరోగ్య అవసరాలను తీర్చడానికి తక్కువ ధరగల వినూత్న పరికరాలను రూపొందించడం మా నిరంతర కృషి. ఈ ప్రత్యేక సందర్భంలో మాతో పాలుపంచుకుంటునందుకు కేటిఆర్ గారికి మా ధన్యవాదాలు," అన్నారు డా రమేష్ కేకున్నయ, డైరెక్టర్, సెంటర్ ఫర్ టెక్నాలజీ ఇన్నోవేషన్, ఎల్విపిఇఐ.

కేంద్రంలో గణనీయంగా సాధించిన ప్రగతులలో కొన్ని:

- **ఎలక్ట్రానిక్ మెడికల్ రికార్డ్ (ఈఎంఆర్) వ్యవస్థ:** పురస్కారాన్ని గెలుచుకున్న, అంతర్గతంగా రూపొందించిన ఆప్థల్మిక్ ఎలక్ట్రానిక్ మెడికల్ రికార్డ్ (ఈఎంఆర్) వ్యవస్థ మరియు ఆసుపత్రి నిర్వహణా వ్యవస్థలను 230+ ఎల్వీపిఇఐ కేంద్రాలు మరియు భారతదేశమంతటిలో, లైబీరియా, నేపాల్, కంబోడియా, మెక్సికో, సైప్రస్ మరియు డొమినికన్ రిపబ్లిక్లలో విస్తరించి ఉన్న 33 భాగస్వామ్య ఆసుపత్రులలో ఉపయోగిస్తున్నారు.

- **సెంటర్ ఫర్ ఇన్నోవేషన్** (మద్దతుదారు సిఏంట్): 2013లో కేంద్రంగురించిన అధికారిక ఆలోచనా సమయంలో దివంగత ఎపిజె అబ్దుల్ కలాంగారు వేడుకలో పాల్గొన్నారు. తరువాత 2018లో కేంద్రాన్ని శ్రీ కె టి రామారావు అధికారికంగా ప్రారంభించారు. హైదరాబాద్ స్థావరంగా ఉన్న టెక్నాలజీ కార్పోరేషన్ సిఏంట్ నుంచి గణనీయమైన ఆర్థిక మద్దతును కేంద్రం అందుకున్నది. శిశువులలో దృష్టి క్షేత్రాలను పరీక్షచేసే పేటెంట్ పొందిన పురోగతి పరికరం 'పీడియాట్రిక్ పెరీమీటర్'తో సహా అనేక పురస్కారాలు గెలుచుకున్న ఆవిష్కరణలను కేంద్రం ఉత్పత్తి చేసింది.

- **ఎల్వీపిఇఐ-బోస్టన్ సైట్ లెన్స్ మాన్యుఫాక్చరింగ్ లాబ్**: క్లిష్టమైన కంటి ఉపరితల రుగ్మతలున్న రోగులకు సరసమైన, సమర్ధవంతమైన మరియు అనుకూలీకరించబడిన ప్రత్యేక కాంటాక్ట్ లెన్సులు – స్క్లెరల్ లెన్సులు – అందజేయడానికి ఎల్వీపిఇఐ కిస్మత్ పూర్ ప్రాంగణంలో అత్యాధునిక ఎల్వీపిఇఐ బోస్టన్ సైట్ లెన్స్ మాన్యుఫాక్చరింగ్ లాబ్ పెట్టబడింది. ఈ ప్రత్యేక లెన్సులు తయారుచేయడానికి ఇది భారతదేశంలో ఏకైక సౌకర్యం మరియు బోస్టన్ సైట్ తరువాత ప్రపంచంలో రెండవ సౌకర్యం.

- **హెల్త్ కేర్ ఇన్క్యుబేషన్ సెంటర్**: బిఐఆర్ఏసి (బయోటెక్నాలజీ ఇండస్ట్రీ రిసర్చ్ అసిస్టెన్స్ కౌన్సిల్) బయోనెస్ట్ పధకంక్రింద మద్దతు పొందిన ఎల్వీపిఇఐలోని హెల్త్ కేర్ ఇన్క్యుబేటర్ భారతదేశంలో ఒక ఆసుపత్రి వ్యవస్థలోని ఏకైక ఇన్క్యుబేటర్. ఒక ప్రభావాన్ని సృష్టించడానికై తమ ఆలోచనలను సజీవంగా ఉంచడానికి వైద్య ఆవిష్కర్తలకు ఇది పూర్తి మద్దతును ఇస్తుంది. రోగి భద్రత మరియు నియంత్రణా ప్రమాణాలతో అధిక సమ్మతిపై కేంద్రీకరిస్తూ, ఆచరణీయ మరియు కొలవదగిన ఉత్పత్తులు మరియు సేవలను సృష్టించడంలో అంకుర సంస్థలు, ఎస్ఎంఈలు (చిన్న మరియు మధ్య తరహా సంస్థలు), పరిశోధనా సంస్థలు మరియు ఆసుపత్రులకు సహాయపడటం కేంద్ర లక్ష్యం.

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ:** 1987 సంవత్సరంలో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్వీపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. తన కార్యనిర్వహణకై ఎల్వీపిఇఐలో పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. ఎల్వీపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థలో భారతదేశంలోని తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలో విస్తరించిన 236 కేంద్రాలున్నాయి. సమాజంలోని

అన్ని వర్గాలకీ సమానమైన మరియు నాణ్యమైన నేత్ర సంరక్షణ అందజేయడం సంస్థ లక్ష్యం.గ్రామాలనుంచి నగరంవరకూ సమాజంలోని అన్ని వర్గాలనూ ఆవరిస్తున్న ఎల్విపిఇఐ ఐదు-శ్రేణుల 'నేత్ర ఆరోగ్య పిరమిడ్' నమూనా ఉన్నతమైన నాణ్యతగల మరియు సమగ్రమైన – నివారణ, చికిత్స మరియు పునరావాసం – నేత్ర సంరక్షణ అందరికీ అందిస్తున్నది. ఇది 3 కోట్ల 21 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం.